# ఆదికాండము 45వ అధ్యాయము

## యోసేపు అందరిని ఓదార్చి తండ్రిని కూడా తీసుకొని రమ్మని కోరుట

అప్పుడు యోసేపు తన యొద్ద నిలిచినవారందరి యెదుట తన్నుతాను అణచుకొనజాలక- నా యొద్దనుండి ప్రతి మనుష్యుని
వెలుపలికి పంపివేయుడని బిగ్గరగా చెప్పెను. యోసేపు తన సహోదరులకు తన్ను తాను తెలియచేసికొనినప్పుడు ఎవరును అతని యొద్ద
నిలిచియుండలేదు2 . అతడు ఎలుగెత్తి యేడ్వగా ఐగుప్తీయులు ఫరో యింటివారును వినిరి. 3 అప్పుడు యోసేపు- నేను యోసేపును;
నా తండ్రి యింక బ్రదికియున్నాడా అని అడిగినప్పుడు అతని సహోదరులు అతని సముఖమందు తొందరపడి అతనికి ఉత్తరము
లియ్యలేకపోయిరి. 4 అంతట యోసేపు- నా దగ్గరకు రండని తన సహోదరులతో చెప్పినప్పుడు వారు అతని దగ్గరకు వచ్చిరి.
అప్పుడతడు-ఐగుప్తునకు వెళ్లునట్లు మీరు అమ్మివేసిన మీ సహోదరుడైనయోసేపును నేనే. 5 అయినను నేనిక్కడికి వచ్చునట్లు మీరు
నన్ను అమ్మివేసినందుకు దుఃఖపడకుడి; అది మీకు సంతాపము పుట్టింపనియ్యకుడి; ప్రాణరక్షణ కొరకు దేవుడు మీకు ముందుగా నన్ను
పంపించెను. 6 రెండు సంవత్సరములనుండి కరవు దేశములో నున్నది. సేద్యమైనను కోతయైనను లేని సంవత్సరములు ఇంక అయిదు
వచ్చును. మిమ్మును ఆశ్చర్యముగ రక్షించి దేశములో మిమ్మును శేషముగా నిలుపుటకును7 ప్రాణముతో కాపాడుటకును దేవుడు మీకు
ముందుగా నన్ను పంపించెను. 8 కాబట్టి దేవుడేగాని మీరు నన్నిక్కడికి పంపలేదు. ఆయన నన్ను ఫరోకు తండ్రిగాను అతని యింటివారి
కందరికి ప్రభువుగాను ఐగుప్తు దేశమంతటిమీద ఏలికగాను నియమించెను. 9 మీరు త్వరగా నా తండ్రియొద్దకు వెళ్లి అతనితో- నీ
కుమారుడైన యోసేపు- దేవుడు నన్ను ఐగుప్తుదేశమంతటికి ప్రభువుగా నియమించెను, నాయొద్దకు రమ్ము, అక్కడ ఉండవద్దు; 10 నీవు
గోషెను దేశమందు నివసించెదవు, అప్పుడు నీవును నీ పిల్లలును నీ పిల్లల పిల్లలును నీ గొఱ్ఱెమందలును నీ పశువులును నీకు కలిగినది
యావత్తును నాకు సమీపముగా నుండును.11 ఇకను అయిదు కరవు సంవత్సరములు వచ్చును గనుక నీకును నీ యింటివారికిని నీకు
కలిగినదంతటికిని పేదరికము రాకుండ అక్కడ నిన్ను పోషించెదనన్నాడని చెప్పుడి. 12 ఇదిగో మీతో మాటలాడుచున్నది నా నోరే అని
మీ కన్నులును నా తమ్ముడైన బెన్యామీనుకన్నులును చూచుచున్నవి.13 ఐగుప్తులో నాకు కలిగిన సమస్త ఘనతను, మీరు చూచినది
యావత్తు నా తండ్రికి తెలియచేసి త్వరగా నా తండ్రిని ఇక్కడికి తీసికొనిరండని తన సహోదరులతో చెప్పి 14 తన తమ్ముడైన
బెన్యామీను మెడమీద పడి యేడ్చెను; బెన్యామీను అతని మెడమీద పడి యేడ్చెను; అతడు తన సహోదరులందరిని ముద్దు 15 పెట్టు
కొని వారిమీద పడి యేడ్చిన తరువాత అతని సహోదరులు అతనితో మాటలాడిరి.

**Chapter 45 :*Joseph comforts his brethren, and sends for his father.*** 45:1 Then Joseph could not
refrain himself before all them that stood by him; and he cried, Cause every man to go out from me. And there stood no man with
him, while Joseph made himself known unto his brethren. 45:2 And he wept aloud: and the Egyptians and the house of Pharaoh
heard. 45:3 And Joseph said unto his brethren, I *am* Joseph; doth my father yet live? And his brethren could not answer him; for
they were troubled at his presence. 45:4 And Joseph said unto his brethren, Come near to me, I pray you. And they came near.
And he said, I *am* Joseph your brother, whom ye sold into Egypt. 45:5 Now therefore be not grieved, nor angry with yourselves,
that ye sold me hither: for God did send me before you to preserve life. 45:6 For these two years *hath* the famine *been* in the land:
and yet *there are* five years, in the which *there shall* neither *be* earing nor harvest. 45:7 And God sent me before you to preserve
you a posterity in the earth, and to save your lives by a great deliverance. 45:8 So now *it was* not you *that* sent me hither, but
God: and he hath made me a father to Pharaoh, and lord of all his house, and a ruler throughout all the land of Egypt. 45:9 Haste
ye, and go up to my father, and say unto him, Thus saith thy son Joseph, God hath made me lord of all Egypt: come down unto
me, tarry not: 45:10 And thou shalt dwell in the land of Goshen, and thou shalt be near unto me, thou, and thy children, and thy
children's children, and thy flocks, and thy herds, and all that thou hast: 45:11 And there will I nourish thee; for yet *there are* five
years of famine; lest thou, and thy household, and all that thou hast, come to poverty. 45:12 And, behold, your eyes see, and the
eyes of my brother Benjamin, that *it is* my mouth that speaketh unto you. 45:13 And ye shall tell my father of all my glory in
Egypt, and of all that ye have seen; and ye shall haste and bring down my father hither. 45:14 And he fell upon his brother
Benjamin's neck, and wept; and Benjamin wept upon his neck. 45:15 Moreover he kissed all his brethren, and wept upon them:
and after that his brethren talked with him.

## ఫరో కూడ సమ్మతించి వారినాహ్వానించుట

16 యోసేపుయొక్క సహోదరులు వచ్చిన వర్తమానము ఫరో యింటిలో వినబడెను. అది ఫరోకును అతని సేవకులకును ఇష్టముగా
నుండెను17. అప్పుడు ఫరో యోసేపుతో ఇట్లనెను-నీవు నీ సహోదరులను చూచి- మీరీలాగు చేయుడి, మీ పశువలమీద బరువులు
కట్టి కనానుదేశమునకు వెళ్లి 18 మీ తండ్రిని మీ యింటివారిని వెంటబెట్టుకొని నాయొద్దకు రండి; ఐగుప్తు దేశమందలి మంచివ
స్తువులను మీకిచ్చెదను, ఈ దేశము యొక్క సారమును మీరు అనుభవించెదరు 19 నీకు ఆజ్ఞయైనది గదా? దీని చేయుడి, మీ

పిల్లలకొరకును మీ భార్యలకొరకును ఐగుప్తులోనుండి బండ్లను తీసికొనిపోయి మీ తండ్రిని వెంటబెట్టుకొని రండి. 20 ఐగుప్తు
దేశమంతటిలోనున్న మంచి వస్తువులు మీవే అగును గనుక మీ సామగ్రిని లక్ష్యపెట్టకుడని చెప్పుమనగా 21ఇశ్రాయేలు కుమారులు
ఆలాగుననే చేసిరి. యోసేపు ఫరో మాట చొప్పునవారికి బండ్లను ఇప్పించెను; మార్గమునకు ఆహారము ఇప్పించెను. 22 అతడు వారికి
రెండేసి దుస్తుల బట్టలు ఇచ్చెను; బెన్యామీనునకు మూడువందల తులముల వెండియును ఐదు దుస్తులబట్టలు ఇచ్చెను,23 అతడు తన
తండ్రి నిమిత్తము ఐగుప్తు లోనున్న మంచి వస్తువులను మోయుచున్న పది గాడిదలను మార్గమునకు తన తండ్రినిమిత్తము ఆహారమును,
ఇతర ధాన్యమును తినుబండారములను మోయుచున్న పది ఆడు గాడిదలను పంపెను24. అప్పుడతడు తన సహోదరులను సాగనంపి
వారు బయలుదేరుచుండగా- మార్గమందు కలాహపడకుడని వారితో చెప్పెను.25 వారు ఐగుప్తునుండి బయలుదేరి కనాను దేశమునకు
తమ తండ్రియైన యాకోబునొద్దకు వచ్చి 26 యోసేపు ఇంక బ్రదికి యుండి ఐగుప్తుదేశమంతటిని ఏలుచున్నాడని అతనికి తెలియచేసిరి.
అయితే అతడు వారి మాట నమ్మలేదు గనుక అతడు నిశ్చేష్టుడాయెను. 27 అప్పుడు, వారు యోసేపు తమతో చెప్పిన మాటలన్నిటిని
అతనితో చెప్పిరి. అతడు తన్ను ఎక్కించుకొని పోవుటకు యోసేపు పంపిన బండ్లు చూచినప్పుడు వారి తండ్రియైన యాకోబు ప్రాణము
తెప్పరిల్లెను. 28 అప్పుడు ఇశ్రాయేలు-ఇంతే చాలును, నా కుమారుడైన యోసేపు ఇంక బ్రదికియున్నాడు, నేను చావకమునుపు వెళ్లి
అతని చూచెదనని చెప్పెను.

***Pharaoh confirms Joseph's invitation, Joseph's gifts to his brethren***. 45:16 And the fame thereof was heard in Pharaoh's house, saying, Joseph's brethren are come: and it pleased Pharaoh well, and his servants. 45:17 And Pharaoh said unto Joseph, Say unto thy brethren, This do ye; lade your beasts, and go, get you unto the land of Canaan; 45:18 And take your father and your households, and come unto me: and I will give you the good of the land of Egypt, and ye shall eat the fat of the land. 45:19 Now thou art commanded, this do ye; take you wagons out of the land of Egypt for your little ones, and for your wives, and bring your father, and come. 45:20 Also regard not your stuff; for the good of all the land of Egypt *is* yours. 45:21 And the children of Israel did so: and Joseph gave them wagons, according to the commandment of Pharaoh, and gave them provision for the way. 45:22 To all of them he gave each man changes of raiment; but to Benjamin he gave three hundred *pieces* of silver, and five changes of raiment. 45:23 And to his father he sent after this *manner;* ten asses laden with the good things of Egypt, and ten she asses laden with corn and bread and meat for his father by the way. 45:24 So he sent his brethren away, and they departed: and he said unto them, See that ye fall not out by the way. 45:25 And they went up out of Egypt, and came into the land of Canaan unto Jacob their father, 45:26 And told him, saying, Joseph *is* yet alive, and he *is* governor over all the land of Egypt. And Jacob's heart fainted, for he believed them not. 45:27 And they told him all the words of Joseph, which he had said unto them: and when he saw the wagons which Joseph had sent to carry him, the spirit of Jacob their father revived: 45:28 And Israel said, *It is* enough; Joseph my son *is* yet alive: I will go and see him before I die.